
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు


ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక



సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 8 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 8 August 2024 PAGES : 8 PRICE : 3/-

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్!



- పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేసిన రాజకీయాల దారిలోనే కాంగ్రెస్ పయనిస్తోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది.
- కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ స్థానాన్ని కూడా గెలుచుకుని 65 ఎమ్మెల్యేలకు బలం పెంచుకుంది.
- తక్కువ మెజారిటీ సభ్యులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తన ప్రభుత్వాన్ని సుస్థిరం చేసుకునేందుకు బీఆర్ఎస్ నుంచి ఏకంగా 9 మంది ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి తీసుకుంది
- రాజకీయ పునరేకీకరణ పేర ఇరత పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలను గంపగుత్తగా తీసుకొచ్చి తమ పార్టీ కండువాలు కప్పింది
- బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా చేయాలని హస్తం పార్టీ ప్లాన్

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు గడిచాయి. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ వేసిన రాజకీయాల దారిలోనే కాంగ్రెస్ పయనిస్తోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 64 మంది ఎమ్మెల్యేలను గెలుచుకుని తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆ స్థానాన్ని కూడా గెలుచుకుని 65 ఎమ్మెల్యేలకు బలం పెంచుకుంది. ఈ లోగా బీఆర్ఎస్ నుంచి వచ్చిన రాజకీయ ప్రకటనల నేపథ్యంలో.. తక్కువ మెజారిటీ సభ్యులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన - మిగతా3లో



## మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నడు

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ఫైర్
- మన తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం గుడ్డెద్దు చెనేలో పడ్డట్టు ఉంది
- రాష్ట్ర భవిష్యత్‌ను, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ఆలోచన లేకుండా అడ్డదిడ్డంగా వ్యవహరిస్తుంది.
- 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా రిజర్వేషన్లు సాధించాం..
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం 15 శాతం ఓపెన్ కోటా

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల మన తెలంగాణ బిడ్డ.. మనకు నాన్ లోకల్ అవుతున్నాడు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మెడికల్ అడ్మిషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 33 సమగ్రంగా లేదని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో - మిగతా3లో

## విపక్ష ఇండియా నేతలతో ఉద్ధవ్ ఠాక్రే భేటీ



- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సీట్ల సర్దుబాటు, ప్రచారాంశాలపై చర్చ
- ముంబైలోని అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటికే సమాయాత్తమయ్యాయి
- లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మెరుగైన ఫలితాలు సాధించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉద్ధవ్ ఠాక్రే తొలిసారి ఢిల్లీ పర్యటన



## నీటిపారుదల రంగంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

- నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం పునరుద్ధరణ కోసం మంత్రులతో కమిటీ ఏర్పాటు
- తెలంగాణ నీటిపారుదల రంగా అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నీటి పారుదల శాఖ మంత్రి కుమార్ రెడ్డి చైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరులు, నది అభివృద్ధి%డ%గంగా పునరుజ్జీవన శాఖ, జాతీయ ఫ్రేమ్‌వర్క్‌ను స్వీకరించడం, మంత్రిత్వ శాఖ ద్వారా నిర్వహణ కోసం జాతీయ ఫ్రేమ్ వర్క్‌పై పద్ధతులు, మార్గదర్శకాలను అధ్యయనం చేయడానికి, సిఫారసు చేయడానికి ఈ కేబినెట్ సబ్ కమిటీని ప్రభుత్వం - మిగతా3లో

## లక్షల సంఖ్యలో రైతులతో సభ..



- సీఎం రేవంత్ చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవం: ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఉమ్మడి ఖమ్మం రైతుల కల త్వరలో నెరవేరబోతోంది
- దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన ఆగస్టు 15న ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్‌లను జాతికి అంకితం చేస్తాం

హైదరాబాద్

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో అధికారులతో కలిసి ఆయన నీటిపారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ ను ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు - మిగతా3లో



## వినేష్ కోసం ఎన్నో ప్రయత్నాలు.. లక్షల్లో ఖర్చు

- వెల్లడించిన కేంద్రమంత్రి.. విపక్షాల వాకౌట్..
- రెజ్లర్ వినేష్ అనర్హతపై అంతర్జాతీయ రెజ్లింగ్ అసోసియేషన్ ముందు తీవ్ర నిరసన
- నేష్ ఫోగట్‌కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాం
- ఫైనల్స్‌కు కొన్ని గంటల ముందు ఓ చేదు వార్త బయటకురావడంతో భారతీయులంతా నిరాశ

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు

- తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం
- దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి.
- 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది
- ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్



హైదరాబాద్

బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా - మిగతా3లో



## కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం

- 15 రోజులుగా వ్యాపారాలు బంద్
- సుమారు 500 మంది వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారు.
- సాధారణంగా కోల్‌కతాకు వచ్చే చాలా మంది బంగ్లాదేశీయులు నగరంలోని మార్క్విస్ స్ట్రీట్, క్రైడ్ స్ట్రీట్, ఎస్ప్లానేడ్, న్యూమార్కెట్ ప్రాంతాల్లో నివసిస్తుంటారు.
- కోల్‌కతాలోని విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీల దారుణ పరిస్థితి

# డ్రెయినేజీ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం





## మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 07:** డ్రెయినేజీ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.జవహర్ నగర్ కార్పొరేషన్ వంపు గూడెం లోని డ్రెయినేజీ సమస్యలను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డితో కలిసి వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలను మరుగున పడేశారని అభివృద్ధి కుంటుపడిందని వాపోయారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలను గుర్తించి మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన తో ముందుకు సాగుతున్నామని తెలిపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిదిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అదిక నిధులు తెచ్చి ప్రజల కష్టాలను ప్రాలదోలుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ జవహర్ నగర్ కమీషనర్ కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలోని

# గుత్తి కోయల గూడెం లో రక్త నమూనాలు సేకరణ

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 07 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య అధికారి చల్లా మధుసూదన్ అదేశాల మేరకు అంబటి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉమాదేవి డి డి ఓ డాక్టర్ మౌనిక ఆదేశానుసారం గా పలిమెల ఆరోగ్య ఉప కేంద్రం వైద్యులు డాక్టర్ రఘురామన్ అధ్యక్షతన పలిమెల గ్రామానికి సమీపంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి నూతనంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుత్తి కోయల గూడెం ను డాక్టర్ ల బృందం సందర్శించారు . గత మూడు రోజులుగా ఈ గూడాన్ని సందర్శిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటి పల్లి ఉప కేంద్ర వైద్య ఆరోగ్య సిబ్బంది గూడెం లో జ్వర పీడుతుల రక్త నమునాలు రక్త శాతం తెలుసుకోవడానికి థైరాయిడ్ లాంటివి వివిధ రకాల పరీక్షల కోసం వీరి నుండి రక్త నమూనాలను సేకరించి జిల్లా కేంద్రంలోని ల్యాబ్ కు పంపించారు అదే విధంగా చర్మ



సంబంధిత అలర్జీ ఉండడం వలన అనుమానిత మసూచి కి సంబంధించిన పరీక్షల కొరకై స్వాబ్ టెస్టు వారి గొంతులో నుండి నమూనాలను సేకరించారు అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో గర్భిణీలు చిన్న పిల్లలకు రొటీన్ గా అందించే ఇమ్యునైజేషన్ టీకాలను చేశారు ఇందులో భాగంగా తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలకు తల్లులకు తల్లిపాల పౌష్టిక విలువలను గూర్చి వాళ్లకు వివరించి పిల్లలకు తల్లిపాలను మాత్రమే తాగించాలని వారికి సూచించారు.

ఈ రక్త నమూనా సేకరణ తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ ఎండి మాశుక్ అలీ హెల్త్ సూపర్ వైజర్ జీ సమ్మ హెల్త్ విజిటర్ సుధాకర్ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కళాకార్ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్న జర్నలిస్టు బైరి విశ్వనాథం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన టిఆర్9 టీవీ జర్నలిస్టు బైరి విశ్వనాథం గౌడ్ ఎస్ ఎల్వి సంస్థ అందించే కళాకార్ సేవా రత్న పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వి కుమార్ హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్వి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న ఎస్జెఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ పంజాల వెంకట్ గౌడ్ తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ వంగపల్లి అంజయ్య కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం నుండి బదిలీ అయిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం.



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 7:** మల్లాపూర్ మండల కేంద్ర మేజర్ గ్రామ పంచాయతి లో ఈవో గా ఉత్తమ సేవలందించిన భూమేష్ అలాగే వివిధ గ్రామాల కార్యదర్శులు బదిలీ అయి వేరే గ్రామాలకు వెళ్తూ కొత్తగా వచ్చిన అధికారులు బాధ్యతలు తీసుకున్న సందర్భంగా బుధవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో వారికి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీడీవో రాజేందర్ రెడ్డి మండల కార్యదర్శులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాలెంల పరుశరాములు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 07:** ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడ్డ గూడూరు మండలానికి చెందిన బాలెంల పరుశరాములు ను నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నియామక పత్రాన్ని అందజేశారు. అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మేడి పాపన్న హాజరై మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ తో పాటు మాదిగ సంక్షేమం కోసం పాటు పాడుతూ మాదిగల సమగ్ర అభివృద్ధి ఎమ్మార్పీఎస్ ఉద్యమ లక్ష్యమని అన్నారు . అనంతరం జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన బాలెంల పరశు రాములు మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ళ రమేష్ కశగల రమేష్ బోట్ల శ్రీను బొట్ల శంకర్ బుషి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి నూతన సబ్ రిజిస్ట్రార్ గా మహమ్మద్ ఆసిఫొద్దీన్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 07 :** మెట్ పల్లి నూతన సబ్ రిజిస్ట్రార్ గా మహమ్మద్ ఆసిఫ్ ఉద్దీన్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆర్మూర్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ గా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. అనంతరం దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయ రంగరాజు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎస్ ఎం ఎం హుస్సేన్ బి.శ్రీనివాస్ డి.సుధీర్ అహ్మద్ పాషా సో హెల్ రవి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నంది అవార్డు గ్రహీత కు ఘనంగా సన్మానం



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 07:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో సేవా కార్యక్రమాల్లో సామాజిక సేవలు అందించినందుకు గాను గుర్తించి తెలుగు వెలుగు సాహితీ సంస్థ ఇటీవల జాతీయ నంది అవార్డును మల్లాపూర్ మండలం రేగుంట గ్రామానికి చెందిన ఘనవెని మల్లేష్ యాదవ్ కు అందచేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ జగిత్యాల జిల్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జడ్పీ చైర్మన్ దావ వసంత లు మల్లేష్ యాదవ్ ను ఫోటో జ్ఞాపిక తో సత్కరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దావ సురేష్ తుమ్మ గంగాధర్ అనుమల్ల మహేష్ పోరండ్ల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి అంగన్ వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి మల్లాపూర్ ఆగస్టు 7:** డబ్బా పాలు వద్దు తల్లి పాలే ముద్దని తల్లిపాల విశిష్టతను తెలిపేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు ఈ వారోత్సవాల్లో భాగంగా మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం కోమల మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాలు అమృత తుల్యమైనవని ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమ పౌష్టికాహారం తల్లి పాలేనని సంపూర్ణ ఆరోగ్యంగా పుట్టిన పిల్లలకు వెంటనే తల్లిపాలు ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కోమల పంచాయతీ కార్యదర్శి రంజిత్ శైలజా నర్మదా భాగ్యలక్ష్మి జ్యోతి ఆశా కార్యకర్తలు బాలింతలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

## డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు తల్లి పాలే పిల్లలకు అమృతం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల క్రైం ప్రతినిధి ఆగస్టు 07:** జగిత్యాల జిల్లా కోరుట్ల సాయిరాం పూర్ కాలనీలో అంగన్వాడి కేంద్రంలో 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రాశన అక్షరాభ్యాసం చేయించారు. తల్లి పాలు పిల్లలకు అమృతం లాంటివని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని గర్భిణులకు బాలింతలకు తల్లులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సందర్భంగా కౌన్సిలర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లి పాలే శ్రేష్టమని ఆయన అన్నారు. తల్లి బిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంతో అవసరమని ఆయన వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలని అన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమని డబ్బా పాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శోభారాణి ఆయా లక్ష్మి, గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్ళిన బొడ్మట్ పల్లి ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగస్టు 07:** టేక్మా ల్ మండల పరిధిలోని బొడ్మట్ పల్లి పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యా బుద్దులు నేర్పి బదిలిలపై వెళ్లిన ఉపాధ్యాయులకు అంకితభావంతో ఉపాధ్యాయ బృందం పాఠశాల కమిటీ గ్రామస్తులు శాలువా పూలమాల మెమొంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి ఇటువంటి వృత్తిలో ఈ పాఠశాలలో సుదీర్ఘకాలంగా సేవలు అందించి మరో పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం మనందరి గురుతర బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ అధికారి తహసిల్దార్ కృష్ణ మండల నోడల్ అధికారి విశ్వనాథం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోటంగారి యాదమ్మ ఎంపీ పీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎండి అబ్దుల్ సాజిద్ పాషా తాజా మాజీ సర్పంచ్ కలాలి స్వరూప దశరథ గౌడ్ అల్లాదుర్గం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ధనుంజయ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు కృష్ణ ఇందిరా శివ శంకర్ లత అశోక్ దశరథ్ పరుశురాం రాజు ప్రవీణ్ గ్రామ పెద్దలు రవిశంకర్ అంజయ్య బాలయ్య శంకరయ్య నాగేష్ నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## విపక్ష ఇండియా నేతలతో ఉద్ధవ్ థాక్రే భేటీ



మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాక్రే తన కుమారుడు ఆదిత్యా థాక్రేతో కలిసి ఢిల్లీలో బుధవారం బిజీబిజీగా గడిపారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి సంప్రదింపులు జరిపారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా థాక్రే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతోనూ సమావేశం కానున్నారు. కాగా, ఢిల్లీలో థాక్రే టీఎంసీ, ఆప్, ఎస్పీ నేతలు సహా పలు విపక్ష నేతలతో మంతనాలు జరపనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సీట్ల సర్దుబాటు, ప్రచారాంశాలపై విపక్ష ఇండియా కూటమి నేతలతో ఆయన చర్చిస్తారు. మరోవైపు పలువురు ఇతర పార్టీలకు చెందిన మహారాష్ట్ర ఎంపీలు సైతం థాక్రేను ఢిల్లీ పర్యటనలో భాగంగా కలిసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని శివసేన నేత సంజయ్ రౌత్ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మెరుగైన ఫలితాలు సాధించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఉద్ధవ్ థాక్రే తొలిసారి ఢిల్లీ పర్యటనకు వచ్చారు. మరోవైపు, మహారాష్ట్రలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ముంబైలోని మొత్తం 36 సీట్లలో పోటీ చేస్తుందని ఆ పార్టీ ఇటీవల ప్రకటించింది. ముంబైలోని అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు ఇప్పటికే సమాయాత్తమయ్యాయని ఆప్ ముంబై చీఫ్ ప్రీతి శర్మ మీనన్ తెలిపారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో జాతీయ పార్టీగా ఎదిగిన ఆప్ ఇప్పటికే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల్లో ప్రభుత్వాలను విజయవంతంగా నడుపుతున్నదని చెప్పారు. తమకు గోవా, గుజరాత్ రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలున్నారని, పార్లమెంట్‌కు గణనీయ సంఖ్యలో ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అన్నారు. పదేండ్లలోనే ఢిల్లీ తరహా అభివృద్ధి మోడల్‌ను ఆప్ దేశానికి పరిచయం చేసిందని చెప్పారు.

## కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం..



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాపై బంగ్లాదేశ్ అశాంతి ప్రభావం పడింది. 15 రోజులుగా వ్యాపారాలు బంద్ అయ్యాయి. దీంతో కోల్‌కతాలోని సుమారు 500 మంది వ్యాపారులు నష్టాలను ఎదుర్కొంటున్నారు. సాధారణంగా కోల్‌కతాకు వచ్చే చాలా మంది బంగ్లాదేశీయులు నగరంలోని మార్క్విస్ స్ట్రీట్, క్రైడ్ స్ట్రీట్, ఎస్ప్లానేడ్, న్యూమార్కెట్ ప్రాంతాల్లో నివసిస్తుంటారు. దీంతో ఈ ప్రాంతాల్లోని వ్యాపారులు బంగ్లాదేశ్ పౌరులపై పూర్తిగా ఆధారపడి జీవిస్తున్నారు. విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీలు, వీసా సహాయ కేంద్రాలు, బస్సు, రైలు, విమాన టిక్కెట్ బుకింగ్ ఏజెన్సీలు, హోటళ్ళు, రెస్టారెంట్లతోపాటు చిన్న, పెద్ద వ్యాపారాలు ఈ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. పర్యాటకులే కాకుండా వైద్యం కోసం కూడా బంగ్లాదేశ్ నుంచి అనేక మంది ప్రజలు కోల్‌కతాకు వస్తుంటారు. కాగా, ఉద్యోగాల్లో ప్రత్యేక కోటాపై బంగ్లాదేశ్‌లో నిరసనలు ఉధృతమయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రధాని షేక్ హసీనా సోమవారం బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్‌కు చేరుకున్నారు. దీంతో ఆ దేశంలో ప్రభుత్వం కూలి రాజకీయ అనిశ్చితి నెలకొన్నది. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం ఆర్మీ పెత్తనం చెలాయిస్తోంది.

మరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో కోల్‌కతాకు బంగ్లాదేశ్ సందర్శకుల రాక నిలిచిపోయింది. దీంతో వారిపై ఆధారపడిన పలు వ్యాపారాలు ప్రభావితమయ్యాయి. గత 15 రోజులుగా వ్యాపారం క్షీణించింది. షేక్ హసీనా పరార్ నేపథ్యంలో సోమవారం నుంచి కోల్‌కతా వ్యాపారవేత్తలు భారీ నష్టాలను చవిచూస్తున్నారు.

కాగా, కోల్‌కతాలోని విదేశీ కరెన్సీ మార్పిడి కేంద్రాలు, ట్రావెల్ ఏజెన్సీల పరిస్థితి దారుణంగా ఉంది. అలాగే బంగ్లాదేశీయులపై పూర్తిగా ఆధారపడిన కోల్‌కతాలోని హోటళ్లు, రెస్టారెంట్లతోపాటు ముకుందాపూర్‌లోని అనేక ఆసుపత్రులు కూడా రోగులు లేక బోసిపోయాయి. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి వస్తే తప్ప తమ వ్యాపారాలు కొనసాగవని వ్యాపారులు వాపోతున్నారు.

## రాజ్యసభ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




రాజ్యసభలో ఖాళీ అయిన స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి బుధవారం నాడు ఎన్నిక షెడ్యూల్‌ని విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 స్థానాలకు ఈ ఉప ఎన్నికలు జరుగనున్నాయి. అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక కావడంతో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. అలాగే, తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది కేంద్ర ఎన్నికల సంఘం. తెలంగాణలో కే. కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో తెలంగాణలో ఒక స్థానం ఖాళీ అయ్యింది.

### ఎన్నికల షెడ్యూల్ వివరాలివే..

12 రాజ్యసభ స్థానాల ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆగష్టు 14వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఆగష్టు 21వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఇచ్చారు. అలాగే.. బీహార్, హర్యానా, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27వ తేదీని చివరి తేదీగా ప్రకటించారు. సెప్టెంబర్ 3వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రాజ్యసభ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటిస్తారు.

### తెలంగాణలో ఇదీ పరిస్థితి..

ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీలో కొనసాగిన రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు.. ఇటీవల ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే సమయంలో తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు కేకే. దీంతో ఈ స్థానానికి ఎన్నికలు ప్రకటించింది ఎన్నికల కమిషన్. సెప్టెంబర్ 3వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఆగష్టు 27వ తేదీని చివరి తేదీగా ప్రకటించింది. అయితే, మొత్తం 12 సీట్లలో 11 సీట్లు ఎన్డీయే కూటమి గెలుచుకునే అవకాశం కనిపిస్తోంది. ఒక సీటు మాత్రం కాంగ్రెస్ గెలిచే

## క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని
# ఆర్ ఆర్ నగర్ లో స్వచ్ఛదనం పచ్చదనం





**షణ్ముఖ వెలుగు క్యాతన పల్లి మున్సిపాలిటీ ప్రతినిధి ఆగష్టు 07:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ తిమ్మాపూర్ ఆర్ ఆర్ నగర్ 9వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారుల సహకారంతో పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వార్డు అధికారి మాట్లాడుతు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీ వాసులకు సూచించారు ఈ కార్యక్రమంలో 9 వ వార్డు కౌన్సిలర్ పారుపల్లి తిరుపతి ఆర్ ఐ శైలజ వార్డు అధికారి ప్రియ మాలిని ఆశా వర్కర్లు ఆర్ ఆర్ నగర్ అధ్యక్షుడు రాజిరెడ్డి కార్యవర్గ సభ్యులు గౌరవ సభ్యులు కాలనీ వాసులు సుంకే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# యాంకర్ సుమక్క చెప్తేనే భూములు కొన్నాం..
# అని మొత్తుకుంటున్న బాధితులు...

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో హైదరాబాదు ఆగష్టు 07:** టాలీవుడ్ ప్రముఖ యాంకర్ సుమ కనకాల వివాదంలో చిక్కుకున్నారు. ఆమె ప్రచారం చేసిన రాకీ అవెన్యూస్ సంస్థ బోర్డు తిప్పేయడంతో బాధితులు రోడ్డెక్కారు. తమకు న్యాయం చేయాలంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలియజేశారు. ఇంతకీ అసలు విషయం ఏంటంటే రాజమండ్రిలోని రాకీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మధ్యతరగతి కుటుంబాలకు 26 లక్షల కే సొంత ఇల్లు ఇప్పిస్తామని బంపర్ ఆఫర్ పెట్టారు. ఆ సంస్థకు యాంకర్ సుమ కనకాల ప్రచారం చేశారు. దాంతో.. ఆ సంస్థను నమ్మిన ప్రజలు లక్షల్లో డబ్బులు చెల్లించి ప్లాట్లు బుక్ చేసుకున్నారు. అలా అందరి నుండి దాదాపు రూ. 88 కోట్లు వసూలు చేసిన తరువాత ఇప్పుడు బోర్డు తిప్పేసింది సంస్థ. తీరా మోసపోయామని తెలుసుకున్న బాధితులు రోడ్డు ఎక్కారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులతో పాటు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొంతమంది ఏమో కేవలం సుమ కనకాల ఆ సంస్థకు ప్రచారం చేయడం వల్ల ప్లాట్స్ కొన్నామని ఇప్పుడు వాళ్ళు బోర్డు తిప్పేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి.. సుమ కూడా తమకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనిపై యాంకర్ సుమ ఎలా స్పందిస్తారో అని ప్రజలు ఎదురు చూస్తున్నారు






# ఫోగట్ అనర్హతపై రాజకీయ దుమారం!



భారత మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్‌పై పారిస్ ఒలింపిక్స్‌లో అనర్హత వేటు పడటంపై దేశంలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ విషయంపై కేంద్రప్రభుత్వాన్ని ఇండియా కూటమి పక్షాలు లక్ష్యంగా చేసుకున్నాయి. వినేష్ అనర్హతపై విపక్షాలు పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. మరోవైపు సోషల్ మీడియాలో సైతం కొందరు కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారు. వినేష్ ఫోగట్ ఫైనల్ ఆడకపోవడం వెనుక కుట్ర ఉందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆరోపించారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కోరారు. కేంద్రప్రభుత్వం, రెజ్లింగ్ ఫెడరేషన్ చేసిన కుట్రగా రైతు నాయకుడు రాకేష్ టికాయిత్ ఆరోపించారు. వినేష్ ఫోగట్‌తో ఉన్నవారందరినీ విచారించాలన్నారు.

### ఫెడరేషన్ రియాక్షన్..

వినేష్ ఫోగట్ పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్ ఆడలేకపోవడం ఎంతో బాధాకరమని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. కుట్ర కోణంపై ప్రస్తుతానికి ఏమి చెప్పలేమన్నారు. దీని వెనుక కేంద్రప్రభుత్వానికి, ఫెడరేషన్ ప్రమేయం లేదన్నారు. వినేష్‌పై అనర్హత దేశానికి జరిగిన నష్టంగా ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈ అంశానికి రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని, దీనిని ఎందుకు రాజకీయం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

### అనర్హతకు కారణమిదే..

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ మహిళల 50 కేజీల విభాగంలో భారత క్రీడాకారిణి వినేష్ ఫోగట్ ఫైనల్స్ చేరింది. మంగళవారం రాత్రి జరిగిన సెమీఫైనల్స్‌లో క్యూబా క్రీడాకారిణిపై విజయం సాధించడంతో ఆమె భారత్‌కు పతకాన్ని ఖాయం చేసింది. ఫైనల్స్‌లో గెలిచి స్వర్ణం సాధిస్తుందనుకుంటున్న సమయంలో 50 కిలోల కంటే 150 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటంతో ఆమెపై ఒలింపిక్స్ కమిటీ అనర్హత వేసిందన్న వార్త బయటకు వచ్చింది. ఒలింపిక్ నిబంధనల ప్రకారం రెజ్లర్లకు తాము ఆడుతున్న కేటగిరీ నుంచి 100 గ్రాముల వరకు మినహాయింపు పొందే అవకాశం ఉంటుంది. దీంతో 50 కేజీలకంటే 100 గ్రాముల వరకు అదనంగా బరువు ఉండొచ్చు. కానీ 150 గ్రాములు ఉండటంతో ఆమె ఒలింపిక్స్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. నాడు న్యాయం కోసం నేడు దేశం కోసం

### రాజకీయ దుమారం

బరువు ఎక్కువగా ఉండటంతో వినేష్ ఫోగట్ ఫైనల్స్ ఆడలేకపోతున్నారంటూ వినేస్ ఫోగట్ తండ్రి ప్రకటించడంతో ఒకసారి ఈ అంశంపై రాజకీయ దుమారం చెలరేగింది. అనర్హత పడటం వెనుక కుట్ర ఉందని వినేష్ బంధువు రాజ్‌పాల్ రాఠీ తెలిపారు. ఈ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే పార్లమెంట్‌లో వినేష్ ఫోగట్ అనర్హత అంశంపై దుమారం రేగింది. ప్రతిపక్షం నుంచి పప్పు యాదవ్, చంద్రశేఖర్, అసదుద్దీన్ ఒవైసీ, హరేంద్ర మాలిక్‌లు లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వినేష్‌ను కావాలని టార్గెట్ చేశారంటూ ఎంపీలు ఆరోపించారు. మొత్తం ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉండాలని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కోరారు. మొత్తం వ్యవహారంపై విచారణ జరిపించాలని సమాజ్‌వాదీ అధినేత అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. వినేష్ ఫోగట్ ఫైనల్‌లో ఆడలేకపోవడానికి గల సాంకేతిక కారణాలపై చర్చించి లోతుగా విచారణ జరిపించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని అఖిలేష్ యాదవ్ కోరారు.

## వినేష్ ఫొగాట్‌పై అనర్హత దేశానికి నష్టం
## ఎంపీ కరణ్ భూషణ్




పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ పతకం ఆశలు ఆవిరయ్యాయి. అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు పడింది. నంబర్ వన్ రెజ్లర్ సుసాకిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరిన ఫొగాట్‌పై అనర్హత వేటు పడటం సర్వత్రా షాక్‌కు గురి చేస్తోంది. వినేష్ ఫొగాట్‌పై అనర్హత వేటు దేశానికి నష్టమని బీజేపీ ఎంపీ కరణ్ భూషణ్ సింగ్ అభివర్ణించారు. ఫెడరేషన్ ఈ విషయం పరిశీలించి ఏం చేయాలో నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇక వినేష్ ఫొగాట్‌పై అనర్హత విచారకరమని ప్రధాని నరేంద్ర మోదీ అంతకుముందు ట్వీట్ చేశారు. వినేష్ మీరు ఛాంపియన్లకే ఛాంపియన్, భాతర్‌కు గర్వకారణం, ప్రతి ఒక్క భారతీయుడికి స్ఫూర్తిదాయకమని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సవాళ్లకు దీటుగా మీరు మరింత గట్టిగా ముందుకొస్తారని తమకు తెలుసని పేర్కొన్నారు. మరోవైపు ఫొగాట్‌పై అనర్హత అంశంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు వార్త నిజం కాకుంటే బాగుండు అంటూ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'నోనోనో.. ఇది ఓ పీడకల అయితే బాగుండు..' అంటూ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

## ఫ్లెక్సీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామెల్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 07:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో శాలిగౌరారం మండలం భైరవుని బండ గ్రామానికి చెందిన బీసం మహేష్ శివ సహోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున ఫ్లెక్సీ సెంటర్ ను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం మరింత అభివృద్ధి పథంలోకి రావాలని ప్రజల అవసరాలు ఇక్కడే తీర్చే విధంగా ప్రతి షాపు వారు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందుకున్న చింతకింది వెంకటేశ్వర్లు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చింతకింది వెంకటేశ్వర్లు జర్నలిజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఎస్ఎల్వి సంస్థ కళాకార్ సేవా రత్న పురస్కారాన్ని అందజేశారు. హైదరాబాద్ త్యాగరాయ గాన సభలో బుధవారం ఏర్పాటు చేసిన సభలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వి కుమార్ హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్ ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చింతకింది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్ట్ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గంలో ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్వి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ పంజాల వెంకట్ గౌడ్ తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ వంగపల్లి అంజయ్య కుక్కటపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఆగస్టు 07:** కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి పట్టణ లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అనంతరం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ మంజూరైన నలభై ఆరు మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. 12 లక్షల 31వేలు 500 వందల రూపాయలు పేదవారు అనారోగ్య బారిన పడి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందిన వారికి కొంతమేర ఈ సీఎం రిలీఫ్ ఫండ్ తో భారం తగ్గుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కౌన్సిలర్ లు బంగారు కాళ్ల కిషోర్ అంగడి పురుషోత్తం మన్నే ఖాన్ మొరపు గంగాధర్ ధ్యావనపల్లి రాజారాం మార్గం హనుమాండ్లు ఓజ్జల శ్రీనివాస్ భీమ నాతి సత్యనారాయణ జియా మొరపు తేజ జావిద్ ప్రణయ్ సోమిరెడ్డి రఘు గజం రవి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యెకిన్ పూర్ లో నూతన డ్రైనేజీలు నిర్మించి రోడ్లు మరమ్మతు పనులు చేపట్టండి

యెకిన్ పూర్ వార్డు ప్రజలు బీజేపీ నాయకులు కమిషనర్ కు వినతి పత్రం అందజేత



**షణ్ముఖ వెలుగు కోరుట్ల రూరల్ ప్రతినిధి ఆగస్టు 07:** కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన యెకీన్ పూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్లు చాలా చోట్ల గుంతలు బురద మయం అయినందున ప్రజలకు రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటు మురికి నీరు నిలిచి పారిశుధ్యం లోపించి దోమల ఉత్పత్తి పెరిగి ప్రజలు అనారోగ్య భారిన పడే అవకాశాలు ఉన్నందున నూతన డ్రైనేజీలు నిర్మించి రోడ్లు మరమ్మతు పనులు చేపట్టి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో బాధిత యెకీన్ పూర్ వార్డు ప్రజల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ చిట్యాల శంకర్ కచ్చు రమేష్, మారంపల్లి మహేందర్ ఆరెల్లి రాములు ఎర్ర వనిత మారంపల్లి గంగ నర్సు ఎర్ర మనోహర్ బీజేపి నాయకులు కార్యకర్తలు యెకీన్ పూర్ గ్రామస్థులు పాల్గున్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతు సదస్సు

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఆగస్టు 07 :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధాల దోపిడీ చేస్తున్న బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతుల రాష్ట్ర సదస్సు నిర్వహించారు . ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సాగర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ఉత్పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఎలాంటి రక్షణ చట్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు విత్తనాలను అందిస్తున్న రాష్ట్రం మన తెలంగాణ అని అన్నారు . ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితి కారణంగా విత్తనాలను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. విత్తన రైతులకు పటిష్ట చట్టం లేకపోవడం వలన విత్తన కంపెనీల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 1966 లో చేసిన చట్టమే నేటికీ అమలు అవుతుందని ఆనాడు విదేశాల నుండి దిగుమతి కోసం చేసిన చట్టమని ఇప్పుడు మనం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని పటిష్ట రైతు రక్షణ చట్టం అవసరం అన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలు వరి విత్తనాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలన్నారు. జర్మనేషన్ టెస్ట్ లు రైతుల ముందే చేయాలని డిమాండ్ చేశారు. లాభాలన్నీ కంపెనీలకు వెళితే నష్టాలు రైతులు అనుభవిస్తున్నారని తద్వారా విత్తనోత్పత్తి రైతులు ఆత్మహత్యలు కూడా ఈ కాలంలో బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న విత్తన కంపెనీలు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ప్రమోటర్ లను నియమించుకొని వారి ద్వారా రైతులతో విత్తన ఉత్పత్తి సాగిస్తున్నాయని అన్నారు. విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు క్యాన్సర్ గుండె జబ్బులు వస్తున్నాయని రైతుల నుండి సేకరించే విత్తనాలకు న్యాయమైన ధర నిర్ణయించకుండా కంపెనీలు దోపిడీ చేస్తున్నాయన్నారు రైతు నుండి విత్తనం సేకరించిన తర్వాత మూడు నెలలైనా డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. గద్వాల జిల్లాలో 50వేల ఎకరాలలో నాణ్యతలేని ఆడ,మగ విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని అన్నారు. నాణ్యత లేని విత్తనాల మూలంగా ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. తద్వారా రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారని, 2014 నుండి మార్చి 24 వరకు వేల కేసులను విజిలెన్స్ శాఖ పట్టుకుందన్నారు. అయినప్పటికీ అధికారుల అండదండలతో కల్తీ విత్తన వ్యాపారం కొనసాగుతూనే ఉందన్నారు. రాష్ట్రాన్ని విత్తన గోదాము గా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తి అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. విత్తన రైతుకు సాంకేతిక సలహాలు వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలని డిమాండ్ చేశారు.పంట వేయడానికి ముందే విత్తన సేకరణ ధరను నిర్ణయించి అమలు చేయాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. విత్తన రైతులకు పంటల బీమా రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలన్నారు. విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలని అన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు సూచనలు విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు పెట్టుబడికి అనుగుణంగా బ్యాంకుల్లో సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవ రెడ్డి చల్లారపు తిరుపతి రెడ్డి ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు గుండేటి వాసుదేవ్ సహాయ కార్యదర్శి శీలం అశోక్ జునూతుల జనార్దన్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చేలు పూరి రాములు కాయిత లింగారెడ్డి రమాదేవి పిట్టల తిరుపతి దాసరి మొగిలి యుగంధర్ రెడ్డి భీమిరే రాజు చంద్రమౌళి నంద రాజయ్య రజిత లతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విత్తన రైతు ప్రతినిధులు హాజరైయ్యారు

# కళ్యాణ లక్ష్మి పథకం కెసిఆర్ మానస పుత్రిక

ఆపద వస్తే అన్నా అంటే నేనున్నా అంటాను

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు ఇల్లందకుంట ప్రతినిధి ఆగస్టు 07:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద బిడ్డల పెళ్లిళ్ల కోసం ఉన్నతంగా ఆలోచించి మహోత్తరమైన కల్యాణ లక్ష్మి అనే పథకాన్ని తీసుకువచ్చారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ద్వారా ఎంతోమంది పేద కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఉపశమనం ఉంటుందని అన్నారు. కెసిఆర్ ఆలోచనతో కల్యాణ లక్ష్మి పథకం 50 వేలతో మొదలై క్రమేపి 75 వేల నుంచి లక్ష 116 లు చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారెంటీ లలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద లక్ష 116 లతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పారని వెంటనే దానిని లబ్ధిదారులందరికి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డిసెంబర్ 9 తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న వారందరికీ ఈ పథకం కింద తులం బంగారం ఇవ్వాలని అన్నారు. దీంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా అన్నా అంటే నేనున్నానంటూ ఎలాంటి సమస్యనైనా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

# వైభవంగా చేనేత దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి ఆగస్టు 07:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం శాలపల్లి గ్రామంలో పద్మశాలి భక్త మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు చేనేత దినోత్సవం ను ఉద్దేశించి అధ్యక్షుడు జడల చిరంజీవి మాట్లాడుతూ మనిషి మాన ప్రాణాలు కాపాడేది బట్టే నని పోగు పోగు తయారు చేసి ఒక బట్టగా నేసి ఆ బట్ట నేసే వాడు జీవనోపాధి కోల్పోవడం వల్ల ఆపోగే ఉరితాడు గా మలుచుకుని జీవనాన్ని మా పద్మశాలి బిడ్డలు తనువు చాలిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు మా పద్మశాలి లకు కూడా పది లక్షల బీమా వర్తించే విధంగా ప్రభుత్వం ఒక కార్యచరణ తీసుకు రావాలని కోరారు చనిపోయిన చేనేత కుటుంబాలను ఇప్పుడున్న ప్రభుత్వం అందుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జడల అశోక్ కుమార్ ఆడెపు పోషమల్లు జడల ఐలయ్య కొక్కుల శంకరయ్య జడల పోచయ్య ఎనుగందుల తిరుపతి జడల సుధాకర్ వేముల భూపతి ఆడెపు సమ్మయ్య మెరుగు రాజు దుస్స శ్రీనివాస్ కొక్కుల శ్రీనివాస్ ఎనుగందుల సమ్మయ్య మెరుగు నగేష్ గుత్తికొండ అంజయ్య వేముల రమేష్ కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com